**గచ్చిబౌలిలోని** సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో సీపీ మహంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) డి.జోయల్ డేవిస్, మాదాపూర్ డీసీపీ డా.జి.వినీత్, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, మేడ్చల్ డీసీపీ నితికా పంత్, క్రైమ్ డీసీపీ కొత్తపల్లి నర్సింహా, ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, ఎస్‌బీ డీసీపీ సాయిశ్రీ, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ డీవీ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **- సిటీబ్యూరో, జూన్ 2 (నమస్తే తెలంగాణ)**

## పోలీస్ కమిషనరేట్లలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

సిటీబ్యూరో, జూన్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర పోలీసు జాయింట్ సీపీ (అడ్మిన్) పరిమళ హానా నూతన్ జాతీయ జెండాను ఎగుర వేశారు.

నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు కమిషనర్ తరుణ్ జోషి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) ఇందిర, తదితర అధికారులు పాల్గొన్నారు.

**వృత్తిపరంగా** నిరంతరం బిజీగా ఉండే వైద్యులకు మానసిక, శారీరక ఆరోగ్యం ముఖ్యమని పల్స్ హార్ట్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డా.ఎంఎస్ ముఖర్జీ అన్నారు. ఆదివారం దవాఖాన ఆధ్వర్యంలో వైద్యుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.ముఖర్జీ మాట్లాడుతూ.. వైద్యులు నిత్యం రోగుల ఆరోగ్య సంరక్షణలో బిజీగా ఉండి, తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టలేకపోతున్నారన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల దవాఖానల నుంచి వచ్చిన పలువురు వైద్యులు ఉత్సాహంగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డా.క్రాంతికుమార్, డా.సంజూష, డా.మొవ్వ శ్రీనివాస్, డా.సాయిచంద్ర, డా.తనోజ్ తదితరులు పర్యవేక్షించారు. **- సిటీబ్యూరో**

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

## రూ. ఏడు కోట్లు సరిపోవు

**తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు జితేందర్‌రెడ్డి**

నాంపల్లి కోర్టులు, జూన్ 2 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు చెందిన న్యాయవాదుల ఆరోగ్య భద్రత కోసం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రూ.100 కోట్ల నిధి ద్వారా వస్తున్న వడ్డీని ఆరోగ్య కార్డులకు వినియోగిస్తున్నారు. దీంతో న్యాయవాదులు గత పదేండ్లుగా ఆరోగ్య బీమా సౌకర్యాన్ని పొందుతున్నారు. ఈ ఏడాదికి ఆరోగ్యకార్డుల పునరుద్ధరణకు సీఎం రేవంత్‌రెడ్డి రూ. ఏడు కోట్లు విడుదల చేస్తూ.. బీమా సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. చాలా మంది న్యాయవాదులకు ఆరోగ్య కార్డులు అందడం లేదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన రూ. ఏడు కోట్లు అందరికీ సరిపోవన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.100 కోట్ల నిధులు డిపాజిట్ రూపంలో జమ చేయడం ద్వారా వస్తున్న వడ్డీని ఆరోగ్య కార్డులకు వినియోగిస్తున్నారన్నారు. సుమారు 46 వేల మంది తెలంగాణ న్యాయవాదులుగా సభ్యత్వం తీసుకున్నారని, సగం మంది న్యాయవాదులకే ఈ కార్డులు అందుతున్నాయన్నారు. మిగతా సగం మంది న్యాయవాదులకు ఆరోగ్య కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలంటూ ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రాన్ని సైతం అందజేశామన్నారు. ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఆరోగ్య కార్డులు రాని వారి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## ఫిలింనగర్‌లో 16గ్రాముల కొకైన్ స్వాధీనం

బంజారాహిల్స్, జూన్ 2: ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కొకైన్ విక్రయిస్తున్న నైజీరియన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నైజీరియాకు చెందిన ఒకోరే కోస్మోస్ రామ్సే అలియాస్ ఆండీ (38) షేక్‌పేట సమీపంలోని వినాయక్‌నగర్‌లో ఉంటూ డ్రగ్స్ విక్రయాలు చేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం షేక్‌పేట గణేశ్ మందిరం సమీపంలో ఆండీని ఫిలింనగర్ పోలీసులు తనిఖీ చేయగా.. అతడి వద్ద 16 గ్రాముల కొకైన్ దొరికింది. కర్ణాటకలో ఉంటున్న నైజీరియన్ ఒబాసిన్ నుంచి 30 గ్రాముల కొకైన్ కొనుగోలు చేశానని, 14గ్రాములు గతంలోనే విక్రయించినట్టు ఆండీ వెల్లడించాడు. గతంలో గ్రాము రూ.5వేలకు కొనుగోలు చేసి, నగరంలో గ్రామును రూ.10వేల చొప్పున విక్రయించినట్టు చెప్పాడు. తన వద్ద కొనుగోలు చేసే ఆదర్శ్, సుమిత్, ఇషాన్, ఎన్‌కే కోసం తాజాగా కొకైన్‌తో సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బౌటర్‌పై టాటా సఫారీ బోల్తా..

**ఏడుగురికి గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం**

బండ్లగూడ, జూన్ 2: బౌటర్ రింగ్‌రోడ్డుపై టాటా సఫారీ వాహనం బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ఏడుగురికి గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదం రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలి నుంచి శంషాబాద్‌కు వెళ్తున్న టాటా సఫారీ వాహనం హిమాయత్‌సాగర్ వద్ద అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ వాహనంలో ఉన్న వారందరికీ గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారందర్ని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడి ఆత్మహత్య

మేడ్చల్, జూన్ 2: కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. జార్ఖండ్ రాష్ట్రం ఈస్ట్ సింగ్‌భూమ్ జిల్లా దరిశోల్ గ్రామానికి చెందిన రిపూన్ దండాపత్(26) బతుకుదెరువు కోసం మేడ్చల్‌కు వచ్చి, కార్మికుడిగా పని చేస్తున్నాడు. మేడ్చల్ పట్టణంలోని గోకుల్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. కుటుంబ కలహాల కారణంగా మనస్తాపం చెంది ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మేడ్చల్, జూన్ 2:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మేడ్చల్ పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన శిరీశ్‌కుమార్ సాహూ (35) ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రావల్‌కోల్ కమాన్ సమీపంలో నివాసముంటున్నాడు. కిష్టాపూర్ నుంచి మజీద్‌పూర్ చౌరస్తా వైపు నడుచుకుంటూ వెళ్తూ.. రావల్‌కోల్ కమాన్ వద్ద ముందుగా వెళ్తున్న డీసీఎం వెనుక చక్రాల కిందపడి, తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి, మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నకిలీ పాస్‌పోర్టుతో దుబాయ్‌కి..

శంషాబాద్ రూరల్, జూన్ 2 : నకిలీ పాస్‌పోర్టుతో దుబాయ్ వెళ్లేందుకు యత్నించిన వ్యక్తిని ఆర్‌జీఐఏ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ బాలరాజు కథనం ప్రకారం.. నిజామాబాద్ ప్రాంతానికి చెందిన నర్సయ్య నకిలీ పాస్‌పోర్టుతో దుబాయ్ వెళ్లేందుకు శనివారం రాత్రి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చాడు. నర్సయ్య వద్ద ఉన్న పాస్‌పోర్టును పరిశీలించిన ఎయిర్‌పోర్టు భద్రత అధికారులు.. నకిలీ పాస్‌పోర్టుగా గుర్తించారు. దీంతో అతడిని అదుపులోకి తీసుకొని శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

వెంగళరావునగర్, జూన్ 2: భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురైన భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సంతోష్‌గిరి నివాసి షరీఫ్ పాషా(32) ప్లంబర్. మద్యానికి బానిసైన అతడు భార్యను వేధించడం మొదలుపెట్టాడు. భర్త పోరు పడలేక ఆమె ముగ్గురు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య కాపురానికి రావడం లేదని బెంగ పెట్టుకున్నాడు. ఆత్మహత్య చేసుకుంటున్నానని భార్యకు వాయిస్ మెసేజ్ పంపాడు. అనంతరం ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానాస్పదస్థితిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

కాచిగూడ,జూన్ 2: అనుమానాస్పద స్థితిలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై రవికుమార్ కథనం ప్రకారం.. ఉప్పుగూడకు చెందిన ఎం.రాహుల్(21) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. శనివారం అర్ధరాత్రి కాచిగూడలోని ఓయో హోటల్‌లో బెల్ట్‌తో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో జీతం ఇవ్వడం లేదని, అందువల్లే ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కాచిగూడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PEST CONTROL**

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-334110

**PACKERS & MOVERS**

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-334207

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-328144

**GOLD RELEASE**

★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779.
NT-327656

**EDUCATION**

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA., MCA., B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. నెలరోజుల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-334129

**OLD AGE HOME**

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083.
NT-327838

**TOURS & TRAVELS**

★మహదేవ టూర్స్: 07/07 - అమరనాథ్ + నవదేవి యాత్ర; ★20/09 - చార్‌ధామ్ యాత్ర; ★కార్తీకం 06/11 - కాశీ యాత్ర @ 9908844377.
NT-334106

★మహదేవ టూర్స్: చార్ ధాం యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377.
NT-339515

**RENT OR LEASE**

★Office Area: 1200 Sft. Cabins, 2 Meeting Room 1, (10 Seating Capacity) Staff Seating open area, (7 Seating Capacity) Furniture included. Cabin Tables and Chairs, Meeting Table and Chairs, Staff 'Working Station and Chairs Electronic Equipment: 3 Air Conditioners Washrooms: 2 Floor: Ground Floor Area: Street No. 15, Himayatnagar. Contract No. 9290862314.
NT-333503

**PLOT FOR SALE**

★కేII 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666.
NT-320393

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో పుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027.
NT-327828

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598.
NT-333858

**రెసిడెన్షియల్ ప్లాట్లు**

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255.
NT-320394

**LAND FOR SALE**

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ।।లు కంపల్సరీ ఉంటుంది. 9177619716.
NT-328341

**WANTED**

★ప్రముఖ ISO సర్టిఫైడ్ సంస్థ నందు పని చేయుటకు నిరుద్యోగ యువకులు మరియు హెల్పర్స్, సూపర్‌వైజర్స్ మరియు మార్కెటింగ్ సిబ్బంది వెంటనే కావలెను. Ph: 7675910480.
NT-334220

★రక్షణ సెక్యూరిటీ ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత. 8500199996.
NT-334139

★స్త్రీ/పు।।లు సెక్యూరిటీ గార్డ్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు. జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. Ph: 9030121804.
NT-311995

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602.
NT-327629

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883.
NT-339501

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

**TEACHERS REQUIRED**

★Wanted Trained, & Experienced Teachers to teach upto 7th Class and an Adm. / Comp. Asst. for a New School in Balaji Nagar, Yapral, Sec-Bad. Send CVs to chakrusvn@gmail.com, 9391574284.
NT-334223

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిము లతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## బహిరంగ ప్రకటన

(గౌరవనీయులైన NCLT హైదరాబాద్ తేది: 29-05-2024 నాటి ఉత్తర్వులకు అనుగుణంగా)

మావెన్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు అయిన శ్రీ ఎం. శ్రీనివాస రెడ్డి దృష్టికి

సంబంధిత వివరాలు

| | | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారు పేరు | శ్రీ ఎం. శ్రీనివాస రెడ్డి |
| 2. | తండ్రి/భర్త పేరు | లక్ష్మా రెడ్డి |
| 3. | వ్యక్తిగత హామీదారు చిరునామా | 13-1-217/1, ఫ్లాట్ నం.502, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, బాలాజీ స్వర్ణపురి కాలనీ, ఎర్రగడ్డ హైదరాబాద్-500018 |
| 4. | దివాలా ప్రొసీడింగ్‌లను కోరుతూ PIRP మరియు IA ఆర్డర్‌ల వివరాలు | CP (IB) No. 45/95/HDB/2023 IA (IBC) 1071/2024 |
| 5. | దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా | చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500001 brmgr1508@mahabank.co.in |

6. **నోటీసు:** IBC, 2016లోని సెక్షన్ 105 ప్రకారం వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియ క్రింద తిరిగి చెల్లింపు ప్రణాళికను సమర్పించడంలో ఇక్కడ సూచించబడిన వ్యక్తిగత హామీదారు విఫలమయ్యారని తెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది. దీని పర్యవసానంగా రుణదాత/దరఖాస్తుదారును వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియను మూసివేయాలని మరియు దివాలా చట్టపరమైన కార్యవ్యవహారాలు ప్రారంభించాలని కోరింది. గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT), హైదరాబాద్ ఈ నోటీసును ప్రచురించాలని ఆదేశించింది. అందుకే తెలియజేసారు.

**తేది: 01-06-2024** **సం/- అధీకృత అధికారి**

**ప్రదేశం: హైదరాబాద్** **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, హైదరాబాద్**

## బహిరంగ ప్రకటన

(గౌరవనీయులైన NCLT హైదరాబాద్ తేది: 29-05-2024 నాటి ఉత్తర్వులకు అనుగుణంగా)

సన్‌కార్ప్ ప్లస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు అయిన శ్రీ కె. శ్రీనివాసరావు దృష్టికి

సంబంధిత వివరాలు

| | | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారు పేరు | శ్రీ కె. శ్రీనివాసరావు |
| 2. | తండ్రి పేరు | తెలియలేదు |
| 3. | వ్యక్తిగత హామీదారు చిరునామా | ఇం.నం.6-3-1085/1 & 1089/3, బ్లాక్-II, ఫ్లాట్ నం.302, ఆల్‌పైన్ హైట్స్, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500082 |
| 4. | దివాలా ప్రొసీడింగ్‌లను కోరుతూ PIRP మరియు IA ఆర్డర్‌ల వివరాలు | CP (IB) No. 382/95/HDB/2022 IA (IBC) 454/2024 |
| 5. | దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా | చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500001 brmgr1508@mahabank.co.in |

6. **నోటీసు:** IBC, 2016లోని సెక్షన్ 105 ప్రకారం వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియ క్రింద తిరిగి చెల్లింపు ప్రణాళికను సమర్పించడంలో ఇక్కడ సూచించబడిన వ్యక్తిగత హామీదారు విఫలమయ్యారని తెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది. దీని పర్యవసానంగా రుణదాత/దరఖాస్తుదారును వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియను మూసివేయాలని మరియు దివాలా చట్టపరమైన కార్యవ్యవహారాలు ప్రారంభించాలని కోరింది. గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT), హైదరాబాద్ ఈ నోటీసును ప్రచురించాలని ఆదేశించింది. అందుకే తెలియజేసారు.

**తేది: 01-06-2024** **సం/- అధీకృత అధికారి**

**ప్రదేశం: హైదరాబాద్** **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, హైదరాబాద్**

## బహిరంగ ప్రకటన

(గౌరవనీయులైన NCLT హైదరాబాద్ తేది: 29-05-2024 నాటి ఉత్తర్వులకు అనుగుణంగా)

రెక్స్ కాంట్రాక్టర్స్ & ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు అయిన శ్రీ గాలి నిరంజన్ దృష్టికి

సంబంధిత వివరాలు

| | | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారు పేరు | శ్రీ గాలి నిరంజన్ |
| 2. | తండ్రి/భర్త పేరు | తెలియలేదు |
| 3. | వ్యక్తిగత హామీదారు చిరునామా | ప్లాట్ నం.92, ప్లాట్ నం.201, శ్రీనివాస హోమ్స్ ప్రగతి ఎన్‌క్లేవ్, మియాపూర్, హైదరాబాద్-500049 |
| 4. | దివాలా ప్రొసీడింగ్‌లను కోరుతూ PIRP మరియు IA ఆర్డర్‌ల వివరాలు | CP (IB) No. 43/95/HDB/2023 IA (IBC) 1067/2024 |
| 5. | దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా | చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500001 brmgr1508@mahabank.co.in |

6. **నోటీసు:** IBC, 2016లోని సెక్షన్ 105 ప్రకారం వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియ క్రింద తిరిగి చెల్లింపు ప్రణాళికను సమర్పించడంలో ఇక్కడ సూచించబడిన వ్యక్తిగత హామీదారు విఫలమయ్యారని తెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది. దీని పర్యవసానంగా రుణదాత/దరఖాస్తుదారును వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియను మూసివేయాలని మరియు దివాలా చట్టపరమైన కార్యవ్యవహారాలు ప్రారంభించాలని కోరింది. గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT), హైదరాబాద్ ఈ నోటీసును ప్రచురించాలని ఆదేశించింది. అందుకే తెలియజేసారు.

**తేది: 01-06-2024** **సం/- అధీకృత అధికారి**

**ప్రదేశం: హైదరాబాద్** **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, హైదరాబాద్**

## బహిరంగ ప్రకటన

(గౌరవనీయులైన NCLT హైదరాబాద్ తేది: 29-05-2024 నాటి ఉత్తర్వులకు అనుగుణంగా)

మావెన్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు అయిన శ్రీమతి డొంకెన యాదగిరి దృష్టికి

సంబంధిత వివరాలు

| | | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారు పేరు | శ్రీమతి డొంకెన యాదగిరి |
| 2. | తండ్రి/భర్త పేరు | తెలియలేదు |
| 3. | వ్యక్తిగత హామీదారు చిరునామా | ప్లాట్ నం. 301, లలిత నిలయం, స్ట్రీట్ నం.8 హబ్సీగూడ, హైదరాబాద్-500007 |
| 4. | దివాలా ప్రొసీడింగ్‌లను కోరుతూ PIRP మరియు IA ఆర్డర్‌ల వివరాలు | CP (IB) No. 49/95/HDB/2023 IA (IBC) 1072/2024 |
| 5. | దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా | చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500001 brmgr1508@mahabank.co.in |

6. **నోటీసు:** IBC, 2016లోని సెక్షన్ 105 ప్రకారం వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియ క్రింద తిరిగి చెల్లింపు ప్రణాళికను సమర్పించడంలో ఇక్కడ సూచించబడిన వ్యక్తిగత హామీదారు విఫలమయ్యారని తెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది. దీని పర్యవసానంగా రుణదాత/దరఖాస్తుదారును వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియను మూసివేయాలని మరియు దివాలా చట్టపరమైన కార్యవ్యవహారాలు ప్రారంభించాలని కోరింది. గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT), హైదరాబాద్ ఈ నోటీసును ప్రచురించాలని ఆదేశించింది. అందుకే తెలియజేసారు.

**తేది: 01-06-2024** **సం/- అధీకృత అధికారి**

**ప్రదేశం: హైదరాబాద్** **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచ్, హైదరాబాద్**

## బహిరంగ ప్రకటన

(గౌరవనీయులైన NCLT హైదరాబాద్ తేది: 29-05-2024 నాటి ఉత్తర్వులకు అనుగుణంగా)

ఎలైట్ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు అయిన శ్రీ బీరెడ్డి నరసింహ రెడ్డి దృష్టికి

సంబంధిత వివరాలు

| | | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారు పేరు | శ్రీ బీరెడ్డి నరసింహా రెడ్డి |
| 2. | తండ్రి పేరు | తెలియలేదు |
| 3. | వ్యక్తిగత హామీదారు చిరునామా | విల్లా నం. 7, విల్లా గ్రీన్స్, గండిపేట, హైదరాబాద్-500075 |
| 4. | దివాలా ప్రొసీడింగ్‌లను కోరుతూ PIRP మరియు IA ఆర్డర్‌ల వివరాలు | CP (IB) No. 373/95/HDB/2022 IA (IBC) 1074/2024 |
| 5. | దరఖాస్తుదారు పేరు